TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 93 | సోమవారం 01-12-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## 10న చలో ఢిల్లీ.. ఓబీసీ జాతీయ సదస్సు

### బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి: ఆర్.కృష్ణయ్య

**బర్కత్‌పుర, నవంబరు 30:** బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, క్రీమీలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబరు 10న చలో ఢిల్లీ, ఓబీసీ జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల అభివృద్ధికి 2 లక్షల కోట్ల రూపాయలతో ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిర్వహించనున్న ఓబీసీ జాతీయ సదస్సుకు 8 మంది కేంద్రమంత్రులు, వివిధ పార్టీలకు చెందిన 20 మంది ఎంపీలు పాల్గొంటారని పేర్కొన్నారు. జనవరి చివరి వారంలో పరేడ్‌గ్రౌండ్‌లో 5 లక్షల మందితో నిర్వహించే బీసీ సభకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## రాహుల్ ప్రజాదరణను చూసి కేంద్రం భయపడుతోంది..

### అందుకే తప్పుడు కేసులు పెడుతోంది: మహేశ్ గౌడ్

**హైదరాబాద్,నవంబరు 30:** దేశ ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. సోనియా, రాహుల్‌పై తాజాగా మరో ఎఫ్ఐఆర్ నమోదు కావడమే దీనికి తిరుగులేని సాక్ష్యమని ఆదివారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. రాహుల్‌ను రాజకీయంగా సవాల్ చేయలేక కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ బీజేపీ సర్కారు ఆయనపై తప్పుడు కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసుపై దశాబ్ద కాలంగా విచారణ సంస్థలు దర్యాప్తు చేస్తున్నా ఒక్క ఆరోపణనూ నిరూపించలేకపోయాయన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, సత్యం కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని, అందుకే ఆయనంటే బీజేపీకి భయమని చెప్పారు. బెదిరింపులకు కాంగ్రెస్ ఏనాటికీ తలొగ్గబోదన్నారు.



# రేపటి కోసం..

## తెలంగాణ సత్తాను ప్రపంచానికి చాటుతాం..

- క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా రాష్ట్రం.. గత అనుభవాల పాఠాలతో విధానపత్రం
- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేలా విజన్
- నేటి నుంచి తెలంగాణ రైజింగ్ ఉత్సవాలు
- ఓఆర్ఆర్ లోపల కాలుష్యరహితంగా మారుస్తాం
- మెట్రో, బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం ఓకే: సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబరు 30**
తెలంగాణ ప్రభుత్వం గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాలసీ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం దీనిని జాతికి అంకితం చేయబోతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ రైజింగ్ పేరుతో నిర్వహిస్తున్న ఉత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. 13 రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని, 9న విజన్-2047 విధానాన్ని ప్రకటిస్తామని చెప్పారు. ఈ అంశంపై ఆదివారం మంత్రులతో సీఎం సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. విజన్ డాక్యుమెంట్‌ను తెలంగాణ రైజింగ్-2047గా పిలుస్తున్నామని, ఇందులో విజన్, స్ట్రాటజీ రెండు అంశాలు ఉంటాయని అన్నారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నామని, నీతి ఆయోగ్, ఐఎస్‌బీ లాంటి సంస్థల సహకారంతో డాక్యుమెంట్‌ను తయారు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి అంశాన్నీ లోతుగా విశ్లేషించి భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించామని తెలిపారు. ఓఆర్ఆర్ లోపల కోర్ అర్బన్ రీజనల్ ఎకానమీ (క్యూర్), ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు పెరీ అర్బన్ రీజనల్ ఎకానమీ (ప్యూర్), ఆర్ఆర్ఆర్ నుంచి రాష్ట్రమంతా రూరల్ అగ్రికల్చరల్ రీజనల్ ఎకానమీ (రేర్)గా గుర్తించి ప్రత్యేక ప్రణాళిక అమలు చేయనున్నామని వివరించారు.


మిగతా 3లో...

## 17 నెలల్లో రూ.50,763 కోట్లు

### 'ఎన్టీఆర్ భరోసా పింఛన్ల'పై భారీ వ్యయం

- దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమం: సీఎం
- పేదల సేవలో ప్రతి నేతా పాల్గొనాలి
- కూటమి చేసిన మంచిని ప్రజలకు చెప్పండి
- ఆ తర్వాత వారు మరే పార్టీకీ ఓటేయరు
- కొన్ని చోట్ల అనర్హులకూ పింఛన్లు
- అర్హులకు అన్యాయం జరగనివ్వం
- ఉగాదికి మరో 5 లక్షల ఇళ్లు
- నేతలు, ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

3 లో..



**అమరావతి, నవంబరు 30:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత 17 నెలల్లో కేవలం సామాజిక పింఛన్లకే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' దేశంలోనే అతిపెద్ద డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్-ప్రత్యక్ష నగదు బదిలీ) కార్యక్రమంగా అభివర్ణించారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో ప్రతి నేతా పాల్గొనాలని పిలుపిచ్చారు. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్య నేతలతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏటా వృద్ధాప్య పింఛన్‌దారులకు రూ.48 వేలు, డయాలసిస్ రోగులకు రూ.1.20 లక్షలు, పూర్తిగా మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులకు రూ.1.80 లక్షల చొప్పున అందిస్తున్నామని చెప్పారు. మరే రాష్ట్రమూ ఈ స్థాయిలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేయడం లేదన్నారు. 'పింఛన్ల పంపిణీలో మన నేతల భాగస్వామ్యం గతంలో కేవలం 16 వేలే ఉండేది.





అక్క కళ్లల్లో ఆనందం కోసం..

## బావ హత్య

- అడ్డొచ్చిన అతడి తల్లినీ నరికేసిన మైనర్
- మరో ఇద్దరు మైనర్లతో కలిసి ఘాతుకం
- ధూళిపాళ్లలో తల్లీ కొడుకుల దారుణ హత్య

3 లో..

## భారత అంతరిక్షానికి ఇన్ఫినిటీ ఉత్సాహం

### దేశ యువశక్తికి 'స్కైరూట్ ఇన్ఫినిటీ' క్యాంపస్ ప్రతిబింబం

### 'మన్ కీ బాత్'లో హైదరాబాద్ స్టార్టప్‌పై మోదీ ప్రశంసలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** భారతదేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థకు.. హైదరాబాద్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ కేంద్రం దేశంలోని నవీన ఆలోచన, ఆవిష్కరణ, యువశక్తికి ప్రతిబింబంగా నిలిచిందని కొనియా డారు. 128వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన.. హైదరాబాద్‌కు చెంది న ఈ స్టార్టప్ సంస్థపై ప్రసశంసలు కురిపించారు. అలాగే.. ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ 'మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో)' సౌకర్యాన్ని ఇటీవలే హైదరాబాద్‌లో ప్రారంభించినట్టు వెల్లడించారు. విమాన నిర్వహణ, మరమ్మత్తు, పునఃపరిశీలన రంగంలో మనదేశం కీలక ముందడుగు వేసిందన్నారు. అలాగే.. 'వోకల్ ఫర్-లోకల్'ను ప్రోత్సహించే క్రమంలో.. పలు దేశాల ప్రధానులకు కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ నైపుణ్యాన్ని పరిచయం చేశానని, వివిధ కళాకృతులను వారికి బహూకరించానని వెల్లడించారు. "మీరంతా 'వోకల్ ఫర్ లోకల్' అనే మంత్రాన్ని పాటించాలి" అని జి-20 శిఖరాగ్ర సమావేశాల్లో వివిధ దేశాల ప్రతినిధులు, నాయకులను కోరినట్టు తెలిపారు. "మన దేశప్రజల తరపున వారికి బహుమతులు అందించేటప్పుడు ఈ భావనను దృష్టిలో ఉంచుకున్నాను. జి-20 సందర్భంగా జపాన్ ప్రధానికి వెండి బుద్ధుడి ప్రతిరూపాన్ని బహూకరించాను. అది తెలంగాణలోని కరీంనగర్‌కు చెందిన ప్రసిద్ధ సిల్వర్ క్రాఫ్ట్ నైపుణ్యాన్ని ఆవిష్కరిస్తుంది. అలాగే.. ఇటలీ ప్రధానికి పూల ఆకృతులతో కూడిన వెండి అద్దం బహుమతిగా ఇచ్చాను. అది కరీంనగర్ సంప్రదాయ లోహ శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనం. ఇలా పలు దేశాధి నేతలకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన అద్భుతమైన కళా రూపాలను బహూకరించాను. భారతీయ హస్తకళలు, కళలు, సంప్రదాయాల గురించి ప్రపంచానికి అవగాహన కల్పించడం, మన చేతివృత్తులవారి ప్రతిభను ప్రపంచానికి అందించడం నా లక్ష్యం. రాబోయే రోజుల్లో క్రిస్మస్, నూతన సంవత్సర షాపింగ్‌లో 'వోకల్ ఫర్ లోకల్' అనే మంత్రాన్ని గుర్తుంచుకోండి. దేశంలో తయారు చేసిన వాటిని మాత్రమే కొనండి. దేశప్రజలు కష్టపడి తయారుచేసిన వాటిని మాత్ర మే అమ్మండి' అని మోదీ పిలుపునిచ్చారు.

**అదే.. గొప్ప బలం**

యువత అంకితభావం వికసిత్ భారత్‌కు గొప్ప బలమని నరేంద్ర మోదీ తెలిపారు. "సోషల్ మీడియాలో ఒక వీడియో కొన్ని రోజుల కిందట నా దృష్టి ని ఆకర్షించింది. ఈ వీడియో ఇస్రో నిర్వహించిన ఒక ప్రత్యేకమైన డ్రోన్ పోటీకి సంబంధిచి ంది. ఈ వీడియోలో దేశ యువత ముఖ్యంగా మన జెన్-జీ అంగారక గ్రహ వాతావరణంలో డ్రోన్‌లను ఎగరవేసేందుకు ప్రయత్నిస్తోంది. వారి ప్రయత్నాలు ఫలించలేదు. కానీ, పుణె నుంచి వచ్చిన యువకుల బృందం ఈ పోటీలో కొంతమేరకు విజయాన్ని సా ధించింది. వారి డ్రోన్ కూడా చాలాసార్లు పడిపోయి కూలిపోయినా పట్టు వదలలేదు. చాలా ప్రయత్నాల తర్వాత ఈ బృందం డ్రోన్ అంగారక గ్రహ వాతావరణంలో కొంతసేపు ఎగరగలిగింది. ఈ వీడియో చూస్తున్నప్పుడు నాకు మరొక దృశ్యం గుర్తుకు వచ్చింది. చంద్రయాన్-2తో సంబంధం తెగిపోయినప్పుడు.. యావద్దేశం.. ప్రధానంగా శాస్త్రవేత్తలు కొద్దిక్షణాలు నిరాశకు లోనయ్యారు. కానీ, ఆ వైఫల్యం వారిని నిలువరించలేదు. చంద్రయాన్-3 విజయగాథను అదే రోజు రచిచండం మొదలుపెట్టారు.



## 90శాతం డిగ్రీ పట్టాలు చిత్తుకాగితాలతో సమానం

- నైపుణ్యాలు అందించని డిగ్రీలు నాలుక గీసుకోవడానికీ పనికిరావు
- ప్రభుత్వ ఉద్యోగమే సర్వస్వం అనుకునేవాళ్లు మూరులు
- వదాన్య స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవంలో జయప్రకాశ్ నారాయణ
- వదాన్య సేవలను కొనియాడిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్

3 లో..

## భూ కుంభకోణంపై స్పందించండి రాహుల్.. !

### లేదంటే మీకూ.. భాగస్వామ్యం ఉన్నట్లే: కేటీఆర్

**హైదరాబాద్, నవంబరు 30:** హైదరాబాద్‌లో రూ.5లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని, దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ తక్షణం స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హెచ్ఐఎల్‌టీపీ).. వెనక పెద్ద కుంభకోణం ఉందని వివరిస్తూ.. రాహుల్‌కు ఆదివారం ఆయన ఓ బహిరంగ లేఖ రాశారు. దీనిపై మౌనంగా ఉంటే రాహుల్‌కూ ఈ అవినీతిలో భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో ఉపాధి కల్పన ను ప్రోత్సహించడానికి.. రాయితీ ధరలకే గత ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని తెలిపారు. హెచ్ఐఎల్‌టీపీ కింద.. ఇప్పుడు లక్షల కోట్ల విలువైన భూములను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం సూచించే విలువలో, కేవలం 30శాతం చెల్లించి వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవచ్చని చెబుతున్నారని అన్నారు. ప్రజలకు దక్కాల్సిన ఈ విలువైన ఆస్తులను నామమాత్రపు ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేలా ఈ విధానం ఉందని ఆరోపించారు. ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. తన బహిరంగలేఖకు రాహుల్ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా ఉంటుందా?..లేక ప్రజల ఆస్తులను దోచుకుంటున్న నేతలకు



అండగా నిలబడేలా ఉంటుందా? అన్నది ప్రజలు గమనిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు.

# హుస్నాబాద్ పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధం

**సర్పంచ్ ఎన్నికల ముందస్తు వ్యూహాలపై కీలక సమీక్ష**

- **ఎమ్మెల్యే కార్యాలయంలో నేతలతో విస్తృత సమీక్ష**
- **శంకుస్థాపన కార్యక్రమాలు, బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చలు**
- **సర్పంచ్ ఎన్నికలకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**హుస్నాబాద్, 30 నవంబర్**
హుస్నాబాద్ పట్టణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశం నియోజకవర్గం మొత్తానికి ప్రాధాన్యతను చాటింది. పట్టణ మరియు గ్రామీణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై ముఖ్యమంత్రిపై పర్యటన వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడంలో సీఎం పర్యటన కీలకమని నేతలు అభిప్రాయపడ్డారు. డిసెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గానికి రానున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. రహదారులు, పట్టణ పురోభివృద్ధి, నీటి సరఫరా, ప్రజా సేవలకు సంబంధించిన అనేక పనులు ప్రారంభంకానుండటంతో ప్రజలలో భారీ ఆసక్తి నెలకొంది. శంకుస్థాపన అనంతరం పట్టణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఆ సభ విజయవంతం కావడంపై నేతల అంతా ఏకగ్రీవంగా వ్యూహాలు రూపొందించారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికలు తలుపుతట్టుతున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజలకు చేరుకున్న సేవలను వివరించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన వల్ల నియోజకవర్గంలో పార్టీకి భారీ ఉత్సాహం వచ్చినట్టు నేతలు అభిప్రాయపడ్డారు. బహిరంగ సభ ఏర్పాట్లు, ప్రజలకు చేరే సూచనలు, అభివృద్ధి కార్యక్రమాల వివరణప్రతి అంశంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ద్వారా అభివృద్ధి ప్రవాహం మరింత బలపడుతుందని నాయకులు నమ్ముతున్నారు. నియోజకవర్గ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# బూత్ స్థాయి కార్యక్రమాల విస్తరణపై ప్రత్యేక దృష్టి

- **తుక్కుగూడలో బీజేపీ రాష్ట్ర స్థాయి సంస్థాగత కార్యశాల ప్రారంభం**
- **పార్టీ బలోపేతంపై రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సూచనలు**
- **సంస్థాగత నిర్మాణంపై జాతీయ నాయకుల దిశానిర్దేశం**





**తుక్కుగూడ, నవంబర్ 30**
తుక్కుగూడలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి సంస్థాగత కార్యశాల ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శక్తిని విస్తరించేందుకు, కార్యకర్తలకు మార్గదర్శకాన్ని అందించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యశాలకు నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే రాబోయే కాలంలో అత్యంత ప్రాధాన్యతనందుకునే అంశమని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రజల సమస్యల్లో నేరుగా జోక్యం చేసుకుని పార్టీ పట్ల విశ్వాసం పెంపొందించాలని సూచించారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాల విస్తరణకు స్పష్టమైన కార్యాచరణను రూపొందించాల్సిన అవసరాన్ని తెలుపుతూ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ సమావేశానికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి బూత్ స్థాయివరకు ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ ఆలోచనలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు. సంస్థాగత నిర్మాణం బలపడితే పార్టీ శక్తి సహజంగానే పెరుగుతుందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పార్టీ అంతర్గత వ్యవస్థను మరింత శ్రేణిగా మార్చేందుకు చేపట్టాల్సిన పనులను వివరించారు. కార్యశాల సందర్భంగా జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్ మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ వ్యూహాలను స్పష్టంగా వివరించారు. రాష్ట్రానికి కొత్త శక్తి అందించాలంటే బూత్ స్థాయి కమిటీలను మరింత బలపరచాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు. తెలంగాణ బాధ్యతల ఇంచార్జ్ అభయ్ పటిల్, జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ సమ్బిత్ పత్రా వంటి ప్రముఖులు కూడా మాట్లాడి కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమవడం పార్టీ ఎదుగుదలకు కీలకమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యశాలలో మహబూబ్ నగర్ ఎంపీ అరుణ కూడా పాల్గొని బీజేపీ తెలంగాణ భవిష్యత్ దిశపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్టీ ప్రభావాన్ని పెంచేందుకు ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తుక్కుగూడలో జరిగిన ఈ సమావేశం రాబోయే నెలల్లో పార్టీ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే కీలక వేదికగా నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలు వేగం పుంజే సూచనలు కనిపిస్తున్నాయి.

# నవంబర్ భారత గర్వాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లిన నెల: ప్రధాని మోదీ

- **ఆధ్యాత్మిక-సాంస్కృతిక చైతన్యానికి నాంది పలికిన వేడుకలు**
- **రక్షణ, అంతరిక్ష, సాంకేతిక రంగాల్లో దేశ శక్తిని చూపిన విజయాలు**
- **వ్యవసాయ ఉత్పత్తిలో నూతన రికార్డుతో రైతుల కృషికి ప్రశంసలు**



**న్యూఢిల్లీ, నవంబర్ 30**
ప్రధాని నరేంద్ర మోదీ "నవంబర్ నెల దేశానికి అసాధారణ గర్వాన్నిచ్చిన నెల" అని పేర్కొన్నారు. మాన్ కీ బాత్ ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, అయోధ్యలో నిర్వహించిన ధర్మ ధ్వజారోహణ ఉత్సవం, భగవాన్ బిర్సా ముండా జన్మ శతాబ్ది వేడుకలు, వందే మాతరం 150 ఏళ్ల సంబరాలు దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరాలకు మరింత చేరవేశాయని అభిప్రాయపడ్డారు. "ఈ నెలలో భారత ఆత్మ, భారత సంప్రదాయం, భారత గర్వం అన్నీ ఒకే దారిలో నడిచాయి" అని మోదీ అన్నారు. రాష్ట్ర రక్షణ సామర్థ్యాలలో భారత్ సాధించిన పురోగతి నవంబర్ నెలలో స్పష్టంగా కనిపించిందని ప్రధాని గుర్తుచేశారు. ప్రపంచ స్థాయి దోరణి-పరిరక్షణ కేంద్రంగా భారత్ ఎదుగుతున్నట్టు పేర్కొంటూ, సముద్ర రక్షణలో కొత్త అధ్యాయం రాసిన ఐఎన్ఎస్ మహే ప్రవేశపెట్టడంపై గర్వం వ్యక్తం చేశారు. దేశ రక్షణలో స్వయంసంపూర్ణతను బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, "స్వదేశీ శక్తితో నిర్మించిన ప్రతి యంత్రం, ప్రతి నౌక దేశ భవిష్యత్తు వైపు శక్తివంతమైన అడుగు" అని మోదీ స్పష్టం చేశారు. అంతరిక్ష రంగంలో భారత యువత చూపుతున్న ప్రతిభను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. స్వదేశీ రాకెట్ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ "అనంత కేంద్రం" ప్రారంభోత్సవాన్ని ఆయన అత్యంత ముఖ్య ఘట్టంగా అభివర్ణించారు. భారత శాస్త్రవేత్తలు, యువ ఇంజినీర్లు, పరిశోధకుల ధైర్యం అంతరిక్షంలో భారత్‌ను అత్యున్నత స్థానంలో నిలబెడుతుందని మోదీ గారు తెలిపారు. "భారత అంతరిక్ష కలలను సాధించే యువతే దేశానికి కొత్త శక్తి" అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కూడా దేశం చరిత్రాత్మక రికార్డు నమోదు చేసిందని ప్రధాని తెలిపారు. ఆహార ఉత్పత్తిలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహించిందని ఆయన రైతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "రైతు చెమటే దేశ ఆహార భద్రతకు పునాది" అని ప్రశంసిస్తూ, వారి కృషి వల్లే భారత్ ప్రపంచంలో అత్యంత బలమైన ఆహార ఉత్పత్తి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. నవంబర్ నెలలో భారత సంస్కృతి, రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలలో నమోదైన ఘట్టాలు దేశాన్ని మరింత ముందుకు నడిపే శక్తిగా నిలుస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం జరుగుతోందా?

- **ముఖ్యమంత్రి పర్యటనపై కవిత విమర్శలు**
- **గ్రామాల ఎన్నికల్లో పట్టణాల్లో శంకుస్థాపనపై ప్రశ్నలు**
- **ప్రభుత్వ వ్యయంతో ప్రజలను తరలించడం ఎన్నికల ఉల్లంఘన అని ఆరోపణలు**
- **ముఖ్యమంత్రి పర్యటనను నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి**




**హైదరాబాద్, నవంబర్ 30**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వం ఎన్నికల నియమాలను పక్కన పెట్టి ప్రభుత్వ సొమ్ముతో రాజకీయ ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. గ్రామాల్లో ఎన్నికలు జరుగుతుంటే, పట్టణాలు జిల్లా కేంద్రాల్లో ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామసులను ప్రభుత్వ వాహనాలతో పట్టణాలకు తరలించి సభలకు సమీకరించడం ఎన్నికల కోడ్‌ను స్పష్టంగా ఉల్లంఘించడమేనని కవిత ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాధనంతో ఎన్నికల ప్రభావాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. ఎన్నికలు గ్రామాల్లో జరుగుతుంటే, పట్టణ కేంద్రాల్లో శంకుస్థాపనలు పెట్టడం వెనుక ఉద్దేశ్యం ప్రజలను పెద్ద ఎత్తున రప్పించి రాజకీయ సందేశం ఇవ్వడమేనని కవిత ఆరోపించారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యటనల్లో ప్రభుత్వ వనరులను వినియోగించడం న్యాయసంగతం కాదని, సర్పంచ్ ఎన్నికల మధ్యలో ఇలాంటి కార్యక్రమాలు జరుగడం ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపుతుందని ఆమె వివరించారు. ప్రభుత్వ విధానాలు ప్రజల డబ్బుతో ప్రజలను ఆకర్షించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణం జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను నిలిపివేయాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల సమయంలో ప్రజాధనంతో నిర్వహించే సభలు, ర్యాలీలు, భారీ శంకుస్థాపనలు అనుమతించరాదని ఆమె గుర్తుచేశారు. గ్రామాల నుండి ప్రజలను తరలించి పట్టణాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఎన్నికలపై ప్రభావం చూపే చర్యగా పరిగణించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే ప్రభుత్వం కూడా అదే బాధ్యతతో వ్యవహరించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఎన్నికల నియమాలను పాటించాలనే భావనతో మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కర్తవ్యంతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలని కవిత స్పష్టంచేశారు. అభివృద్ధి కార్యక్రమాలు అవసరమే అయినా, ఎన్నికల సమయాల్లో వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజలకు తప్పుదోవ చూపడమేనని ఆమె అన్నారు. ఇదే విషయంపై విస్తృతంగా ఫిర్యాదులు వస్తుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం దీనిపై స్పందించాలని నేతలు కూడా కోరుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలు కొనసాగుతాయా? లేక ఎన్నికల సంఘంకొత్త మార్గదర్శకాలు జారీ చేస్తుందా? అన్నదానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# నియోజకవర్గానికో ఎంఎస్ఎం ఈ పార్కు!

**మహిళల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తాం..**

**మహిళా సాధికారత ఇంటి నుంచే మొదలవ్వాలి**

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, నవంబరు 30**
రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. అది తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. మహిళా సాధికారతే తమ లక్ష్యమని, దాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్నా మని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యసాధనలో మహిళలను కీలక భాగస్వాములుగా చేస్తామన్నారు. 'వీ హబ్' ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 'వీ-ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుక'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సాధికారత పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చాలంటే మార్పు ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. తెలంగాణలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 52.7 శాతం అని, ఇది జాతీయ సగటు 45.2 కంటే ఎక్కువగా ఉండడం రాష్ట్ర ప్రగతికి ప్రతిబింబమని తెలిపారు. మహిళలు కూడా వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించగలరని 'వీ హబ్' నిరూపించిందన్నారు. ఈ స్ఫూర్తితో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ప్రారంభించే అంకుర సంస్థలను అంతర్జాతీయ స్థాయి వ్యాపార సంస్థలుగా మార్చేలా 'వీ హబ్ 2.0'కు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. మహిళల ఆలోచనా తీరులోనూ మార్పు రావాలన్నారు. ఉద్యోగాలు సృష్టించేలా కొత్తగా ఆలోచించాలని సూచించారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించడంతో పాటు నూతన ఆవిష్కరణలనుతీసుకొచ్చే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.

# 90శాతం డిగ్రీ పట్టాలు చిత్తుకాగితాలతో సమానం

**నైపుణ్యాలు అందించని డిగ్రీలు నాలుక గీసుకోవడానికీ పనికిరావు**

**ప్రభుత్వ ఉద్యోగమే సర్వస్వం అనుకునేవాళ్లు మూరు?లు**

**వదాన్య స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవంలో జయప్రకాశ్ నారాయణ**

**వదాన్య సేవలను కొనియాడిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్**




**హైదరాబాద్ సిటీ, నవంబరు 30:** మన దేశంలో నూటికి 90శాతం మంది డిగ్రీ పట్టాలు చిత్తుకాగితాలతో సమానమని, అవి నిరర్థకమైనవని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. నైపుణ్యాలు అందించని డిగ్రీ పట్టాలు నాలుకగీస ుకోవడానికీ పనికిరావని చెప్పారు. సమాజ పురోగతికి కావాల్సింది పట్టాలుకాదని.. సృజనాత్మకత, ఉత్పత్తి సామర్థ్యాలు, క్రిటికల్ థింకింగ్, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలన్నారు. దేశంలో 24 కోట్ల మంది పాఠశాలల్లో ఉన్నారని, వారిలో నూటికి ఎనభై మంది భవిష్యత్తు ప్రశ్నార్థకమేనని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థంటేే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, కోర్టుకేసులేనా అని ఆయన ప్రశ్నించారు. పిల్లల పేరుతో దేశంలో ఒక డ్రామా నడుస్తోందని మండిపడ్డారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.లక్షకుపైగా వెచ్చిస్తున్నా, కనీస విద్యాప్రమాణాలు అందడంలేదని జయప్రకాశ్ నారాయణ (జేపీ) ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాలయాల్లో పేరుకే పరీక్షలు జరుగుతున్నాయన్నారు. బట్టీయం లేదా కాపీ కొట్టడమే తప్ప ఉత్తీర్ణత పొందినవారిలో 20శాతంమందికి మించి మిగతా విద్యార్థులకు సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం ఉండడం లేదన్న పలు అధ్యయ నాలను ఉదహరించారు. వదాన్య స్వచ్ఛంద సంస్థ 15వ వార్షికో త్సవం ఆదివారం గచ్చిబౌలీలోని ఈఎససీఐ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్య వక్తగా జేపీ మాట్లాడుతూ..ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే సర్వస్వంగా భావించేవారంతా పరమమూరులు అన్నారు. పాలకులు ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి యువతను మభ్యపెడుతు న్నారని, ప్రభుత్వ ఉద్యోగాల మోజు సమాజాన్ని అల్లకల్లోలం చేస్తోందని చెప్పారు. జిల్లా కలెక్టరుకన్నా ఇంటి మరుగుదొడ్డిలో తూము పూడికతీసే ప్లంబరు మిన్న అన్న విషయాన్ని గుర్తించాలని జేపీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. పేదవర్గాల్లోని ప్రతిభావంతులను గుర్తించి, వారి చదువుకు ఆర్థిక సహాయం అందిస్తున్న వదాన్య జనసొసైటీ సేవలు స్ఫూర్తిదాయ కమన్నారు. అశోక్ పడపాటి బృందం యువతకు ఆదర్శనీ యమని పేర్కొన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు హను రాఘవపూడి, సినీ రచయిత బీవీఎస్ రవి.. వదాన్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చినాబ్ రైల్వే వంతెన ఇంజనీరు గాలి మాధవీలత మాట్లాడుతూ పేదరికం వల్ల ఉన్నత చదువులకు దూరమవుతున్న యువతను గుర్తించి సరైన అవకా శాలు కల్పించడం గొప్ప విషయ మన్నారు. ఐఎఫ్ఎస్ అధికారిణి సువర్ణ మాట్లాడుతూ విలువైన సమయాన్ని సమాజ శ్రేయస్సు కోసం కేటాయిస్తున్న వదాన్య వలంటీర్లను అభినందించారు. వదాన్య వ్యవస్థాపకుడు అశోక్ పడపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు తమ సంస్థ సేవలు పొందిన వారిలో 100మందిపైగా ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, వారిలో 50మంది ప్రభుత్వ ఉద్యోగా లకు ఎంపికైనట్టు తెలిపారు. ఉన్నత చదువుకు ఆర్థిక సహకా రం, ల్యాప్‌టాప్‌ల పంపిణీతో పాటు పోటీపరీక్షల అభ్యర్థు లకు శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జి.రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్క కళ్లల్లో ఆనందం కోసం బావ హత్య

**అడ్డొచ్చిన అతడి తల్లినీ నరికేసిన మైనర్**

**మరో ఇద్దరు మైనర్లతో కలిసి ఘాతుకం**

**ధూళిపాళ్లలో తల్లీ కొడుకుల దారుణ హత్య**

**సత్తెనపల్లి రూరల్, నవంబరు 30:** అక్క కళ్లల్లో ఆనందం కోసం ఓ మైనర్ బాలుడు సొంత బావతోపాటు అతని తల్లినీ కిరాతకంగా నరికి చంపేశాడు. మరో ఇద్దరు మైనర్లతో కలిసి ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఈ దారుణం చోటుచేసుకుంది. ధూళిపాళ్ల గ్రామానికి చెందిన దొప్పలపూడి సాంబశివరావు (36)కు నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన సాహితీతో రెండేళ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుంచి సాహితీని సాంబశివరావు వేధిస్తూ ఉండేవాడు. దీంతో ఆరు నెలల క్రితం సాహితీ భర్త నుంచి విడాకులు తీసుకుంది. పాలిటెక్నిక్ చదువుతున్న సాహితి సోదరుడు రోహిత్ చౌదరి.. దీన్ని మనసులో పెట్టుకుని సాంబశివరావుపై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా అతన్ని హతమార్చాలని భావించాడు. ఈ క్రమంలో తన స్నేహితులైన సాతులూరి రవికుమార్, షేక్ జావెద్ ఇస్లాంతో కలసి ఆదివారం సాంబశివరావు ఇంటికి వెళ్లారు. మంచంపై పడుకున్న సాంబశివరావును కత్తులతో అత్యంత కిరాతకంగా నరికి చంపారు. అడ్డువచ్చిన సాంబశివరావు తల్లి కృష్ణకుమారి (55)ని కూడా నరికి అక్కడి నుంచి పారిపోయారు. వారిని గమనించిన స్థానికులు వెంబడించి నకరికల్లు మండలం చాగల్లు వద్ద పట్టుకొని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న సత్తెనపల్లి రూరల్ పోలీసులు అక్కడకు చేరుకుని ఆ ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. తీవ్రగాయాల పాలైన కృష్ణకుమారిని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించగా ఆమె చికిత్స పొందుతూ మృతిచెందారు. నిందితుల్లో రోహిత్ చౌదరి పాలిటెక్నిక్, రవికుమార్, జావెద్ ఇస్లాంలు ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు. ముగ్గురూ మైనర్లే కావడం, తన అక్కను వేధించాడనే కక్ష పెంచుకుని అక్క కళ్లల్లో ఆనందం చూడడం కోసమే సాంబశివరావును హత్య చేసినట్టు రోహిత్ చౌదరి చెప్పడం సంచలనంగా మారింది.

# 17 నెలల్లో రూ.50,763 కోట్లు

**'ఎన్టీఆర్ భరోసా పింఛన్ల'పై భారీ వ్యయం**

**దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమం: సీఎం**

**పేదల సేవలో ప్రతి నేతా పాల్గొనాలి**

**కూటమి చేసిన మంచిని ప్రజలకు చెప్పండి**

**ఆ తర్వాత వారు మరే పార్టీకీ ఓటేయరు**

**కొన్ని చోట్ల అనర్హులకూ పింఛన్లు**

**అర్హులకు అన్యాయం జరగన్విం**

**ఉగాదికి మరో 5 లక్షల ఇళ్లు**

**నేతలు, ప్రజాప్రతినిధులతో**

**సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**



**అమరావతి, నవంబరు 30:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత 17 నెలల్లో కేవలం సామాజిక పింఛన్లకే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' దేశంలోనే అతిపెద్ద డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్-ప్రత్యక్ష నగదు బదిలీ) కార్యక్రమంగా అభివర్ణించారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో ప్రతి నేతా పాల్గొనాలని పిలుపిచ్చారు. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్య నేతలతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏటా వృద్ధాప్య పింఛన్‌దారులకు రూ.48 వేలు, డయాలసిస్ రోగులకు రూ.1.20 లక్షలు, పూర్తిగా మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులకు రూ.1.80 లక్షల చొప్పున అందిస్తున్నామని చెప్పారు. మరే రాష్ట్రమూ ఈ స్థాయిలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేయడం లేదన్నారు. 'పింఛన్ల పంపిణీలో మన నేతల భాగస్వామ్యం గతంలో కేవలం 16 వేలే ఉండేది. తరచూ దాని ప్రాధాన్యం వివరిస్తూ రావడం.. నేరుగా నేనూ పేదల సేవలో పాల్గొంటుండడంతో మిగిలిన నేతలు కూడా పాల్గొనడం ప్రారంభించారు. ఇప్పుడు సుమారు 25వేల మంది నాయకులు భాగస్వాములవుతు న్నారు. రానున్న రోజుల్లో ఇది 35వేలకు చేరాలి' అని ఆకాంక్షించారు. త్వరలోనే ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్) ద్వారా ఉమ్మడి కుటుంబాలకు మరింత లబ్ధి చేకూర్చే విధానం అమలు చేస్తామన్నారు. కొన్నిచోట్ల అనర్హులకు పింఛన్లు అందుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని, వాటిని పరిశీలిస్తామని తెలిపారు. అర్హులు ఏ పార్టీకి చెందిన వారైనా అన్యాయం జరగనివ్వబోమని స్పష్టంచేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**కార్యకర్తలకు అన్యాయం జరగనివ్వను..**

మన ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించి చెబితే కూటమిని కాదని పక్క పార్టీలకు వారు ఓటేయరు. సంక్షేమ కార్యక్రమాలు అందించడంతోపాటు ప్రజలతో నేతలు మమేకం కావాలి. కార్యకర్తల అభిప్రాయాల మేరకే నాయకత్వం ముందుకెళ్లాలి. 12 లక్షల మంది కుటుంబ సాధికార సారథులు, 46వేల మంది బూత్ ఇన్‌చార్జులు, 8వేల మంది యూనిట్ వ్యవస్థల బలం పార్టీకి ఉంది. వీరంతా కలిసి కూటమి చేస్తున్న మంచిని జనంలోకి తీసుకెళ్లాలి. కార్యకర్తలు పార్టీయే సర్వస్వంగా తమ ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేశారు. పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులిచ్చి గౌరవిస్తున్నాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. సోమవారం నుంచి ప్రారంభమయ్యే శిక్షణ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు సద్వినియోగం చేసుకోవాలి. గత పాలకుల విధ్వంసంతో రాష్ట్రానికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై ప్రజల్లో ఇంకా చర్చ జరగాలి. రాజకీయ కక్షతో నీరు-చెట్టు, ఉపాధి హామీ బిల్లులు కూడా నిలిపివేశారు. కేంద్రంతో మాట్లాడి ఈ బిల్లులను మంజూరు చేయించారు. ఇళ్ల పథకంలోనూ నిధులను దారి మళ్లించారు. ఉగాది నాటికి మరో 5 లక్షల ఇళ్లను ప్రజలకు అందిస్తాం. అర్హుడైన ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు ఉండాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం.

**నేటి నుంచి పార్టీ డిసెంబరు క్యాలెండర్..**

టీడీపీ కార్యక్రమాలకు సంబంధించి డిసెంబరు క్యాలెండర్ రూపొందించాం. 1న పింఛన్ల పంపిణీ, 3న రైతుసేవా కేంద్రాల్లో వర్క్ షాపుల ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు, 5న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నాం. వీటన్నిటిలోనూ నాయకత్వం, కార్యకర్తలు పాల్గొనాలి.

**నేడు గోపీనాథపట్నంలో సీఎం పింఛన్ల పంపిణీ**

సీఎం చంద్రబాబు డిసెంబరు 1న ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో పర్యటించను న్నారు. ఉదయం 10.30గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్లో బయల్దేరి ఉంగుటూరు మండలం నల్లమాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గాన గోపీనాథపట్నం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. తిరిగి నల్లమాడుకు చేరుకుని.. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శిస్తారు. అక్కడే ప్రజావేదిక వద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఉంగుటూరు నియోజకవర్గ మార్గదర్శకులు, బంగారు కుటుంబాలతో ముఖాముఖి నిర్వహించి సత్కరిస్తారు. అనంతరం టీడీపీ శ్రేణులతో సమావేశమవుతారు. ఆపై ఉండవల్లికి తిరుగుపయనమవుతారు.

# రేపటి కోసం...

(మొదటిపేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా మెట్రోపాలిటన్ నగరాలు ప్రస్తుతం కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణలో తాము క్యూర్‌గా పేర్కొంటున్న ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను ఈ ప్రాంతం నుంచి తరలిస్తున్నామని తెలిపారు. క్యూర్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నామని, ఇందులో మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు అవతలి భాగంలో 360 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్లు రాబోతున్నాయని, ప్యూర్‌గా పిలుచుకోనున్న ఈ ప్రాంతంలో భారత్ ఫ్యూచర్ సిటీతోపాటు అనేక పారిశ్రామిక పార్కులు ఉంటాయని వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే, బుల్లెట్ ట్రైన్ వంటివి ఇక్కడ రాబోతున్నాయని, దీనికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని ప్రకటించారు. అలాగే వ్యాపార ఎగుమతులు, దిగుమతులకు నౌకాశ్రయం కీలకమని, తెలంగాణలో తీర ప్రాంతం లేనందున ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీ తీసుకొస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం పోర్టుకు డెడికేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నామన్నారు.

**వరంగల్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం..**

తెలంగాణలో ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉన్నందున.. వరంగల్‌లోనూ అంతర్జాతీయ విమానాశ్రయం కావాలని పారిశ్రామికవేత్తలు కోరుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. దీంతో వ్యాపార ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని, అందుకే వరంగల్‌లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్ పోర్టులు తీసుకురాబోతున్నామని, హైవే, పోర్ట్, ఎయిర్ పోర్టు కనెక్టివిటీతో పెట్టుబడులు తీసుకువచ్చి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేస్తామని చెప్పారు. ఇక రీజనల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు మూడో రీజియన్‌గా పరిగణిస్తున్నామన్నారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను మరింత ప్రోత్సహించడం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేయడం, రైతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కోసం ఈ ప్రాంతాన్ని రేర్‌గా పిలుస్తున్నామని పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌లో తెలంగాణ ముఖచిత్రాన్ని చూస్తున్నామని, ఈ మూడింటినీ క్రోడీకరించి తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉండబోతోందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామన్నారు.

**దేశ ఆర్థికవ్యవస్థలో 10% వాటా లక్ష్యంగా..**

దేశానికి అవసరమైన దాని కంటే ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నామని, అయినా.. ప్రజలకు పౌష్టికాహారం ఇవ్వలేకపోతున్నామని సీఎం రేవంత్ అన్నారు. అందరికీ విద్య అందుబాటులో ఉన్నప్పటికీ నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందుబాటులో లేదన్నారు. అందుకే అంతర్జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పించి నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం ఉండగా, దేశ ఆర్థిక వ్యవస్థలో 5శాతంగా ఉందని, దీనిని 10 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం లక్ష్యమని పునరుద్ఘాటించారు. తెలంగాణ రైజింగ్ ఉత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా నిపుణులు వస్తున్నారని, సచివాలయంలో వార్ రూం, డిప్యూటీ సిఎం పర్యవేక్షిస్తారని అన్నారు. "ఏపీ, తమిళనాడు, మరో రాష్ట్రం మాకు పోటీ కాదు. చైనా, జపాన్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియాతో పోటీ పడబోతున్నాం. అభివృద్ధి చెందిన దేశాలే మాకు పోటీ. వారే మాకు ఆదర్శం. చైనా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ మాకు రోల్ మోడల్. వారినే ఆదర్శంగా తీసుకుని పోటీ పడతాం. ఆయా దేశాల నుంచీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టకుంటే చాలా కోల్పోతామన్న భావన అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు కలిగేలా విజన్-2047 ప్రణాళిక ఉంటుంది" అని సీఎం రేవంత్ అన్నారు.

**ఈ నెల 6 వరకు జిల్లాల్లో ఉత్సవాలు**

తెలంగాణ రాష్ట్రం దేశంతోనే కాకుండా.. ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 సమ్మిట్ పేరిట డిసెంబరు 1 నుంచి 6వ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల వారీగా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే ఉత్సవాల్లోనూ సీఎం పాల్గొంటారని తెలిపారు. ఇక గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటుచేసిన స్టాళ్లను ప్రజలందరూ చూసేందుకు డిసెంబరు 11, 12, 13 తేదీల్లో అవకాశం కల్పిస్తామన్నారు. కాగా, విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల మంది ప్రజల అభిప్రాయాలు సేకరించామన్నారు. కాగా, తెలంగాణ రైజింగ్ ఉత్సవాల్లో పాల్గొనాలంటూ ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రాసిన లేఖను సీఎం రేవంత్, మంత్రులు విడుదల చేశారు.

**రేపటిలోగా నివేదిక సమర్పించాలి: సీఎం రేవంత్**

మంత్రులు, అధికారులు తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌లో తమ శాఖ పరిధిలోని ప్రతి అంశాన్నీ సోమ, మంగళవారాల్లో చర్చించి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. 2వ తేదీ రాత్రికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. 3, 4 తేదీలలో అన్ని శాఖలు ఇచ్చిన నివేదికలను సీఎస్, స్పెషల్ సీఎస్, సీఎంవో అధికారులు పరిశీలించాలని, అవసరమైన మార్పులు చేసి.. తుది ప్రతిని సిద్ధం చేయాలని అన్నారు. 6వ తేదీ సాయంత్రం వరకు విజన్ 2047 డాక్యుమెంట్ సంపూర్ణంగా సిద్ధం కావాలని, అన్ని విభాగాల అధికారులు డాక్యుమెంట్ రూపకల్పన కోసం పూర్తి సమయం కేటాయించాలని నిర్దేశించారు.

గ్లోబల్ సదస్సు ఏర్పాట్ల నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. ఇక ఈ నెల 13న ఎల్బీ స్టేడియంలో ప్రపంచ దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ పాల్గొనే సెలెబ్రిటీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం గంటపాటు ప్రాక్టీస్ చేశారు. ఎంసీహెచ్‌ఆర్‌డీలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఇతర క్రీడాకారులతో కలిసి ప్రాక్టీసలో పాల్గొన్నారు.

# ఫైనల్లో తడబడిన శ్రీకాంత్..

## టైటిల్ నిలబెట్టుకున్న త్రీసా - గాయత్రి..!



ప్రతిష్ఠాత్మక సయ్యద్ మోడీ ఇంటర్నేషన్‌లో భారత స్టార్లు త్రీసా జాలీ-గాయత్రీ గోపిచంద్ ద్వయం జయకేతనం ఎగురేసింది. డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగిన ఈ జోడీ అదిరే ఆటతో టైటిల్ నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన మహిళల డబుల్స్ ఫైనల్లో ఈ జంట కహెూ ఒసావా- మై తనబే (జపాన్)ను చిత్తు చేసింది. మఅయితే.. పురుషుల విభాగంలో కిడాంబి శ్రీకాంత్ కు మాత్రం నిరాశే మిగిలింది. సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 టోర్నమెంట్ ఫైనల్లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. మహిళల డబుల్స్‌లో తమకు తిరుగులేదని చాటుతూ త్రీసా జాలీ- గాయత్రీ గోపిచంద్ టైటిల్ కొల్లగొట్టింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో జపాన్ ద్వయం కహెూ ఒసావా-మై తనబే జోరుకు భారత జంట తొలి సెట్‌లో కోల్పోయింది. కానీ, ఆ తర్వాత గొప్పగా పుంజుకున్న త్రీసా, గాయత్రి సంచలన ఆటతో వరుసగా రెండు సెట్లను 21-13, 21-15తో గెలుచుకున్నారు. వరుసగా రెండోసారి టైటిల్ సాధించి మురిసిపోయారు.

**మరోసారి నిరాశే**

భారత్‌కే చెందిన మిథున్ మంజునాథన్‌ను ఓడించి ఫైనల్ చేరిన శ్రీకాంత్ విజేతగా నిలవలేక పోయాడు. తనకంటే తక్కువ ర్యాంకర్ అయిన హాంకాంగ్ షట్లర్ జేసన్ గునవాన్ చేతిలో అనూహ్యంగా కంగుతిన్నాడు. తొలి సెట్‌ను 16-21తో కోల్పోయిన శ్రీకాంత్ రెండో సెట్‌లో ప్రత్యర్థిపై పైచేయి సాధిం చాడు. అయితే.. నిర్ణయాత్మక మూడో సెట్‌లో జేసన్‌ను నిలువరించలేక మ్యాచ్ అప్పగించేశాడు భారత స్టార్. దాంతో.. ఎనిమిదేళ్లుగా టైటిల్ కోసం నిరీక్షిస్తున్న అతడికి మరోసారి నిరాశే మిగిలింది.

# ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆండ్రీ రస్సెల్..

## ఇకపై కొత్త పాత్రలో కనిపించనున్న స్టార్ ఆల్‌రౌండర్..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్-2026 ప్లేయర్స్ మినీ వేలానికి ముందు లెజెండరీ వెస్టిండీస్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించారు. ఇటీవల కోల్‌కతా నైట్‌రైడర్స్ రస్సెల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, మినీ వేలంలో రసెల్‌కు భారీ ధర వస్తుందని అంతా భావించారు. కానీ, స్టార్ ఆల్‌రౌండర్ టోర్నీకి వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరుగనున్నది. 2014 నుంచి కేకేఆర్ ఫ్రాంచైజీలో ఉన్న రస్సెల్ త్వరలో కొత్త పాత్రలో కనిపించనున్నాడు. ఇకపై కేకేఆర్ కోచింగ్ స్టాఫ్‌లో భాగం కానున్నాడు. పవర్ కోచ్‌గా కేకేఆర్ నియమించింది. 'తాను ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతున్నాను. ఐపీఎల్ ఒక అద్భుతమైన ప్రయాణం. 12 సంవత్సరాల జ్ఞాపకాలు. కేకేఆర్ ఫ్యామిలీ నుంచి చాలా ప్రేమ ఉంది. నేను ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర లీగ్‌లలో సిక్సర్లు కొట్టడం, వికెట్లు తీయడాన్ని కొనసాగిస్తాను. ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కేకేఆర్‌ను వదిలి వెళ్లడం లేదు. మీరు నన్ను కొత్త పాత్రలో చూస్తారు. 2026లో కేకేఆర్ సపోర్ట్ స్టాఫ్‌లో పవర్ కోచ్‌గా పని చేస్తాను. కొత్త అధ్యాయం. కానీ, అదే శక్తి, ఎల్లప్పుడూ నైట్ రైడర్స్‌లో భాగం' అని పేర్కొన్నాడు. కరేబియన్‌కు చెందిన మరో లెజెండరీ టీ20 క్రికెటర్ కీరన్ పొలార్డ్ అడుగుజాడల్లో నడుస్తున్నాడు. పొలార్డ్ ముంబయి ఇండియన్స్‌కు బ్యాటింగ్ కోచ్‌గా పని చేస్తున్నాడు. గతంలో ముంబయి జట్టు తరఫున చాలాకాలం ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. 37 సంవత్సరాల రస్సెల్ 11 సంవత్సరాల పాటు కేకేఆర్ తరఫున ప్రాతినిథ్యం వహించారు. 2014లో ఫ్రాంచైజీలో చేరాడు, జట్టులో కీలక ఆటగాళ్లలో రస్సెల్ ఒకడు. రస్సెల్ కేకేఆర్ తరఫున 133 మ్యాచులు ఆడాడు. 2014, 2024లో కేకేఆర్ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌కు ముందు మెగా వేలానికి ముందు రస్సెల్‌ను రూ.12 కోట్లకు కేకేఆర్ నిలుపుకుంది. గత సీజన్‌లో ప్రదర్శన ఆకట్టుకోలేకపోవడంతో కేకేఆర్ అతన్ని విడుదల చేయాలని నిర్ణయించింది. 2025 సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లో 167 పరుగులు చేసి, ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ రస్సెల్ 140 మ్యాచుల్లో 174.18 రేట్ 2,651 పరుగులు చేయగా.. 123 వికెట్లు పడగొట్టాడు.

# చెలరేగిన కోహ్లి, కుల్దీప్..

## ఉత్కంఠ పోరులో టీమిండియాదే విజయం..!





టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్ నుంచి తేరుకున్న భారత జట్టు వన్డే సిరీస్‌లో బోణీ కొట్టింది. రాంచీ మైదానంలో ఉత్కంఠగా సాగిన పోరులో విరాట్ కోహ్లి(135) సూపర్ సెంచరీకి కుల్దీప్ యాదవ్(4-68) మ్యాజిక్ తోడవ్వడంతో సఫారీలను చిత్తు చేసింది. భారీ ఛేదనలో 130కే ఐదు వికెట్లు పడినా..మాథ్యూ బ్రిట్జ్(72), మార్కో జాన్సెన్(70), లు అర్ధ శతకాలతో పోరాడి కంగారెత్తించారు. అయితే.. చైనామన్ కుల్దీప్ వీరిద్దరిని ఒకే ఓవర్లో వెనక్కు పంపి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఆఖర్లో కార్బిన్ బాష్(67) మెరుపులు మెరిపించినా సరిపోలేదు. 17 పరుగులతో గెలుపొందిన రాహుల్ సేన మూడు వన్డేల సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. స్వదేశంలో టెస్టు సిరీస్ ఓటమికి దీటుగా బదులిచ్చింది భారత జట్టు. రాంచీలో అదివారం ఆధిపత్యం చేతులు మారిన తొలి వన్డేలో సూపర్ విక్టరీ సాధించింది.

కేఎల్ రాహుల్ సారథ్యంలోని టీమిండియా భారీ స్కోర్ చేసింది. ఆ తర్వాత బంతితో కుల్దీప్ యాదవ్ (4-68) తిప్పేయగా.. ప్రత్యర్థినికి ఆలౌట్ చేసి సిరీస్‌లో ముందంజ వేసింది. భారత్ నిర్దేశించిన భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తన తొలి ఓవర్లోనే హర్షిత్ రానా (3-35) తొలి బంతికే ఓపెనర్ రియాన్ రికెల్టన్(0)ను బౌల్డ్ చేసిన రానా.. నాలుగో బంతికి క్వింటన్ డికాక్(0)ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. అంతే.. 7 పరుగులకే సఫారీ జట్టు రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఒత్తిడికి లోనైన కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(7) సైతం అర్ష్‌దీప్ సింగ్ ఓవర్లో రాహుల్ చేతికి దొరికిపోయాడు. ఆ తర్వాత మాథ్యూ బ్రీట్జ్(54 నాటౌట్)తో టోనీ డి జోర్జి(39) కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. క్రీజులో కుదురుకున్నాక బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికించిన ఈ ద్వయాన్ని కుల్దీప్ విడదీశాడు. నాలుగో వికెట్ తీసిన భారత బౌలర్ల సంబురాన్ని డెవాల్డ్ బ్రెవిస్(37) నీరుగార్చుతూ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. జడేజా ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అతడు ఆ తర్వాత రానా ఓవర్లో పెద్ద షాట్ ఆడి గైక్వాడ్ చేతికి చిక్కాడు.

అనంతరం బౌండరీలతో విరుచుకుపడుతున్న డెవాల్డ్ బ్రెవిస్(37) అతడి ఓవర్లో వెనుదిరిగాడు. సిక్సర్‌కు యత్నించిన బ్రెవిస్ బౌండరీ వద్ద రుతురాజ్ గైక్వాడ్ చేతికి దొరికిపోయాడు. 130కే సగం మంది పెవిలియన్ చేరినా.. మాథ్యూ బ్రీట్జ్(72), మార్కో జాన్సెన్(70) మాత్రం పట్టువిడువలేదు. టెస్టు సిరీస్‌లో భారత్‌ను దెబ్బతీసిన జాన్సెన్ అలవోకగా ఫోర్లు, సిక్సర్లతో 26 బంతుల్లోనే యాభై కొట్టాడు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని 34వ ఓవర్లో కుల్దీప్ వెనక్కి పంపి మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కార్బిన్ బాష్(67) ఆఖర్లో గట్టిగానే ప్రయత్నం చేశాడు. అర్ష్‌దీప్ వేసిన 49వ ఓవర్లో లో ఫుల్‌టాస్‌ను సిక్సర్‌గా మలిచాడు. దాంతో.. సమీకరణం 6 బంతుల్లో 18 పరుగులైంది. కానీ, ప్రసిధ్ వేసిన చివరి ఓవర్ రెండో బంతికి పెద్ద షాట్ ఆడిన బాష్ మిడాన్‌లో రోహిత్ చేతికి చిక్కాడు. దాంతో.. 17 పరుగుల తేడాతో భారత్ జయభేరి మోగించింది.

**కోహ్లి శతక గర్జన..**

టాస్ ఓడిన భారత జట్టు తొలుత భారీ స్కోర్ చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికేస్తూ విరాట్ కోహ్లి(135) శతకంతో గర్జించగా.. రోహిత్ శర్మ(57) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. రెండో వికెట్‌కు వీరిద్దరూ 135 రన్స్ జోడించి మంచి పునాది వేశారు. హిట్‌మ్యాన్ ఔటయ్యాక గేర్ మార్చిన కోహ్లి సిక్సర్లతో రెచ్చిపోయి 52వ సెంచరీ సాధించాడు. అతడు ఔటయ్యాక కెప్టెన్ కేఎల్ రాహుల్(60) డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడి స్కోర్ 300 దాటించాడు. రవీంద్ర జడేజా(32) కూడా రాణించగా నిర్ణీత ఓవర్లలో టీమిండియా ప్రత్యర్థికి 350 పరుగుల పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది.

# రాంచీలో రో-కో షో.. అగార్కర్‌ను ఆడేసుకుంటున్న నెటిజన్లు..!



రాంచీ వన్డేలో విధ్వంసక బ్యాటింగ్‌తో జట్టుకు భారీ స్కోర్ అందించారు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, దక్షిణాఫ్రికా బౌలర్లను హడలెత్తిస్తూ సిక్సర్లతో రెచ్చిపోయిన రో-కో తమ ఆటపై అనుమానుల అక్కర్లేదని మరోసారి చాటారు. స్టాండ్స్‌లోంచి, టీవీలు, ఓటీటీలో రోహిత్, విరాట్ ఆట చూసిన ఫ్యాన్స్ భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ను తెగ ట్రోల్ చేస్తున్నారు. దిగ్గజ ఆటగాళ్లను వన్డేల నుంచి తప్పించాలనుకుంటావా?.. ఇప్పుడేమంటావు? అని అగార్కర్‌పై నెట్టింట దుమ్మెత్తి పోస్తున్నారు. భారత మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. దశాబ్దాలుగా టీమిండియా విజయాల్లో కీలకమైన వీరిని అజిత్ అగార్కర్, కోచ్ గౌతం గంభీర్ టెస్టులు నుంచి తప్పించారనేది తెలిసిన విషయమే. అలానే వన్డేల నుంచి కూడా వైదొలిగేలా చేసేందుకు గౌతీ, చీఫ్ సెలెక్టర్ ప్రయత్నిస్తున్నారనే వాదన కూడా నిజమే. ఎందుకంటే.. విరాట్, రోహిత్‌కు వచ్చే వన్డే వరల్డ్‌కప్ స్క్వాడ్‌లో చోటు దక్కుతుందని తాను గ్యారెంటీ ఇవ్వలేనని అగార్కర్ ఇదివరకూ చెప్పేశాడు. కాకపోతే ఫిట్‌గా ఉండి.. పరుగులు సాధించినకొద్దీ మరిన్ని అవకాశాలు మాత్రం ఇస్తామని చూచాయగా అన్నాడతడు. దాంతో.. అగార్కర్‌కు తమ ఆటతోనే బదులివ్వాలనుకున్నారు రో-కో. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ ఒక ఫిఫ్టీ, సిడ్నీ వన్డేలో ఖతర్నాక్ సెంచరీతో చెలరేగాడు. తొలి రెండు వన్డేల్లో సున్నాకే ఔటైన విరాట్ ఆఖరి పోరులో అజేయం అర్ధ శతకంతో జట్టు విజయంలో భాగమయ్యాడు. ఇప్పుడు స్వదేశంలో దక్షిణాఫ్రికాపై కోహ్లి శివతాండవంతో 52వ వన్డే శతకం సాధించి అగార్కర్‌కు గట్టి కౌంటర్ ఇచ్చాడు. ఇక అభిమానులు ఊరుకుంటారా.. తమ ఫేవరెట్ ఆటగాళ్లను తొక్కేయాలని చూసిన అగార్కర్‌ను చీఫ్ సెలెక్టర్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కోచ్ గంభీర్‌ను సైతం నెటిజన్లు వదలడం లేదు. రాంచీ వన్డేలో కోహ్లి 52వ సెంచరీతో, రోహిత్ వన్డేల్లో అత్యధిక సిక్సర్లతో రికార్డు నెలకొల్పారు. అంతేకాదు ఈస్టార్ ద్వయం భారత దిగ్గజాలు సచిన్, ద్రవిడ్ రికార్డును బ్రేక్ చేసింది. వీరిద్దరూ కలిసి ఆడిన అంతర్జాతీయంగా 329 మ్యాచ్ కాగా.. సచిన్, ద్రవిడ్‌లు 328 మ్యాచ్‌లు కలిసి ఆడారు.

# అభిషేక్ శర్మ ఊచకోత



దక్షిణాఫ్రికాతో త్వరలో జరగబోయే 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు యువ ఓపెనర్, పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఊహించని విధంగా రెచ్చిపోయాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 32 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసి ప్రత్యర్థి బౌలర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. దీంతో, తన గురువు యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు.

**అద్భుత ప్రదర్శన**

అభిషేక్ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే బెంగాల్ బౌలర్లపై దయ చూపలేదు. అభిషేక్ శర్మ కేవలం 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. ఈ సమయంలో అభిషేక్ 5 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. భారత దిగ్గజం యువరాజ్ సింగ్ కూడా ఒక అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో ఇంతే వేగంగా హాఫ్ సెంచరీ సాధించడం విశేషం. హాఫ్ సెంచరీ తర్వాత కూడా అభిషేక్ శర్మ అదే దూకుడును కొనసాగించి అనూహ్యంగా 32 బంతుల్లో సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాపై జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ అభిషేక్ శర్మ అద్భుత ప్రదర్శన చేశాడు. ఆ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అభిషేక్ 40.75 సగటుతో మొత్తం 163 పరుగులు చేశాడు, ఇందులో ఒక అర్ధ సెంచరీ కూడా ఉంది. సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు రద్దు కాకపోయి ఉంటే, అభిషేక్ స్కోరు మరింత పెరిగేది.



# రకుల్ కష్టం పగోడికి కూడా రాకూడదు..

బాలీవుడ్‌లో తాజాగా విడుదలైన 'దే దే ప్యార్ దే 2' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. అజయ్ దేవ్‌గణ్ మరోసారి తన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించగా, రకుల్ ప్రీత్ సింగ్‌కు ఈ చిత్రం ఎనర్జిటిక్ కమ్‌బ్యాక్‌గా మారింది. అయితే ఈ విజయానికి వెనక రకుల్ ఎదుర్కొన్న శారీరక ఇబ్బందులు, బాదలు గురించి చాలా కొద్దిమందికే తెలుసు. ఈ సినిమా షూటింగ్ మధ్యలో రకుల్ లెవెల్–5 మస్కులర్ టియర్ అనే తీవ్రమైన గాయం బారిన పడింది. నడుము కండరాలు దాదాపు చిరిగిపోవడంతో తీవ్ర నొప్పి కాళ్ల వరకు వెళ్లేది.నడవడం కష్టం అయ్యేది. నిలబడటం కష్టసాధ్యం అయ్యేది. కాళ్లలో కరెంటు షాక్‌లా నొప్పులు ఉండేవి. ఈ పరిస్థితుల్లో కూడా రకుల్ రోజూ షూట్‌కు హాజరవుతూ యాక్షన్ సీక్వెన్సులు, డ్యాన్స్ షూట్‌లు పూర్తి చేసింది. ఆమె చెప్పినదాని ప్రకారం, నొప్పి ఏ క్షణంలోనైనా తనను కూల్చేయొచ్చని భావించి, %వీ=×% రిపోర్ట్‌ను ప్రతిరోజూ జేబులో పెట్టుకొని సెట్‌కు వెళ్తూ ఉండేది. ఏదైనా జరిగితే డాక్టర్లకు వెంటనే చూపించాలనే ఉద్దేశంతో తాను ఇలా చేసేదని పేర్కొంది. అయితే తనకు నడుము నొప్పి భరించలేని స్థాయిలో ఉండేది. కానీ టీమ్‌కు ఇబ్బంది పడకూడదని, ప్రొడక్షన్ లాస్ అవకూడదని ఒక్కరోజు కూడా లీవ్ తీసుకోలేదు. పెయిన్‌కిల్లర్స్ వేసుకొని, ఫిజియో ట్రీట్మెంట్ తీసుకుంటూ రోజుకు 6 నుంచి 8 గంటలు యాక్షన్ చేసింది. ఒక్కోసారి షాట్ ఓకే అంటే నేలపైనే పడిపోయేదాన్ని అని చెప్పుకొచ్చింది. రకుల్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ గాయం బాలీవుడ్ చిత్రంతో కాదు,'ఛత్రపతి', 'కొండ పొలం' షూటింగ్ సమయంలోనే మొదలైంది. డాక్టర్లు ఆమెకు 6 నెలల కఠిన విశ్రాంతి సూచించినా, ఆమె రెండు నెలల్లోనే తిరిగి సెట్‌కి వచ్చి పూర్తి ఎనర్జీతో పనిచేసింది.ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నానని చెప్పిన రకుల్, ఆ రోజులు తన జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని దశగా గుర్తు చేసుకుంది. కొన్ని రోజులు నిజంగా నా బాడీ నన్ను వదిలేసినట్లు అనిపించింది. కానీ నా టీమ్‌ను నిరాశపరచకూడదన్న ఆలోచనే నన్ను నిలబెట్టింది. ఈ సంఘటనతో రకుల్ కేవలం గ్లామర్ స్టార్ మాత్రమే కాదు, బాధ్యతాయుతమైన టీమ్ ప్లేయర్, గట్టి మనసున్న ఫైటర్ అని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమా రంగంలో నటీనటులు తరచుగా గాయాలతో కూడా షూటింగ్ చేయడం సాధారణమే. కానీ చాలా మంది అది బయట పెట్టరు. రకుల్ మాత్రం ధైర్యంగా సమస్యను వెల్లడించడం ద్వారా ఇతరులకు ప్రేరణగా నిలిచింది.

# ఒంటరిగా పోరాడుతున్నా!



అల్లకల్లోలంగా మారిన జీవితంలో.. తాను ఒంటరిగా పోరాడుతున్నానని బాలీవుడ్ నటి, మోడల్ సెలీనా జైట్లీ ఆవేదన వ్యక్తం చేస్తున్నది. తన భర్త పీటర్ హాగ్‌పై గృహహింస ఆరోపణలు చేసిన ఈ నటి.. ఇటీవలే విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కింది. తాజాగా, తాను ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులపై సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టింది. తన జీవితంలోని అత్యంత కష్టతరమైన కాలం ఇదేనంటూ.. సుదీర్ఘ సందేశాన్ని అభిమానులతో పంచుకున్నది. 'నా జీవితంలో అత్యంత అల్లకల్లోలమైన తుఫాను మధ్యలో చిక్కుకున్నా! ఎటువంటి మద్దతు లేకుండా ఒంటరిగా పోరాడుతున్నా! ఇలాంటి రోజొకటి వస్తుందని నేనెప్పుడూ ఊహించలేదు. నాకూ, నా పిల్లలకు అండగా నిలుస్తానని, నన్ను జీవితాంతం ప్రేమిస్తానని చెప్పిన వ్యక్తే.. నన్ను మోసం చేసి, నా జీవితం నుంచి నిష్క్రమించాడు' అంటూ ఆవేదనతో రాసుకొచ్చింది. తన జీవితం తనకు ఎన్నో నేర్పిందనీ.. ఇప్పుడొచ్చే ఏ తుఫానూ తనను ముంచేయలేదనీ చెప్పుకొచ్చింది. 'ప్రపంచం నన్ను పడగొట్టాలని అనుకున్నప్పుడు పైకి లేవడం, నా గుండె పగిలిపోయినప్పుడు ఎదురొడ్డి పోరాడటం, నాకు అన్యాయం జరిగినప్పుడు పరిస్థితులపై కనికరం చూపకపోవడం, అసాధ్యం అనిపించినప్పుడు కూడా జీవించడం.. నేను బాల్యంలోనే నేర్చుకున్నా! ఆ ప్రేరణతోనే.. నా సోదరుడి కోసం, నా పిల్లల ప్రేమ కోసం, నా గౌరవం కోసం పోరాడుతా!' అంటూ పోస్ట్ పెట్టింది. సెలీనా జైట్లీ పెట్టిన ఈ పోస్ట్.. సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నది. ఆమెకు మద్దతుగా.. మనస్థయిర్యాన్ని ఇచ్చేలా నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆర్మీ కుటుంబం నుంచి వచ్చిన సెలీనా జైట్లీ.. 2001లో ఫెమీనా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత కొన్ని మ్యూజిక్ ఆల్బమ్స్‌లలో నటించి.. 2003లో జన్‌షీన్ సినిమాతో తెరంగేట్రం చేసింది. నో ఎంట్రీ, మనీ హైతో హనీ హై, అప్నా సప్నా మనీ మనీ, థాంక్యూ, గోల్మాల్ రిటర్న్స్ వంటి సక్సెస్‌ఫుల్ సినిమాల్లో నటించింది. 2004లో మంచు విష్ణు సరసన 'సూర్యం' సినిమాతో తెలుగు ప్రేక్షకులనూ పలకరించింది. 2010లో ఆస్ట్రియన్ వ్యాపారవేత్త పీటర్ హాగ్‌ను పెళ్లాడింది. నిన్న మొన్నటిదాకా అన్యోన్యంగా కనిపించిన ఈ జంట.. తాజాగా, విడాకుల కోసం కోర్టును ఆశ్రయించింది.

# బాధ్యతగా మెలగాలి..



అనీత్ పడ్డా.. ప్రస్తుతం బాలీవుడ్‌వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. అభినయం, అంతకుమించిన అందంతో.. బీటౌన్‌ను షేక్ చేస్తున్నదీ 22 ఏండ్ల అమృత్‌సర్ అమ్మడు. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని ఖాతాలో వేసుకొని.. ఊహించని పాపులారిటీని సొంతం చేసుకున్నది. ఒక్క చిత్రంతోనే స్టార్ హీరోయిన్స్ జాబితాలోకి ఎక్కేసింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనీత్ పడ్డా.. తన మనస్తత్వానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నది. తాను చాలా సెన్సిటివ్ అనీ.. ఏ విషయం గురించైనా చాలా లోతుగా ఆలోచిస్తానని అంటున్నది. "మనతో ప్రేమగా ఉండే వ్యక్తుల విషయంలో.. మనం బాధ్యతగా మెలగాలి. ముఖ్యంగా, మనల్ని సమర్థించే వారితో మనం సరిగ్గా వ్యవహరించాలి. ఈ ఆలోచనలు.. నాపై ఒత్తిడిని పెంచుతాయి. అలాగే, నా అభిమానులు కూడా, చాలా విషయాల్లో నన్ను సరిదిద్దుతుంటారు" అంటూ చెప్పుకొచ్చింది. "నిజానికి నేను చిన్నప్పుడు చాలా అమాయకురాలిని. అనేక విషయాల గురించి చాలా కలలు కనే దానిని. అందుకు తగ్గట్టే హార్డ్‌వర్క్ చేసేదాన్ని" అంటూ తన బాల్య సంగతులను గుర్తుచేసుకున్నది. ఇక ఏ విషయం గురించైనా అతిగా ఆలోచించొద్దనీ, మీరెలా ఫీలవుతారో అలాగే ఉండాలని అంటున్నది. అమృత్‌సర్‌లో పుట్టి పెరిగిన అనీత్ పడ్డా.. నటనపై ఆసక్తితో బీటౌన్‌లో అడుగుపెట్టింది. యుక్తవయసులోనే మోడలింగ్‌లోకి ప్రవేశించింది. అనేక ప్రకటనలు, ప్రమోషనల్ ప్రచారాలలో కనిపించింది. 2022లో కాజోల్ నటించిన 'సలాం వెంకీ' చిత్రంలో.. ఓ చిన్న పాత్రతో తెరపై మెరిసింది. 2024లో వచ్చిన అమెజాన్ ప్రైమ్ వీడియో షో 'బిగ్ గర్ల్స్ డోంట్ క్రై'తో మొదటి బ్రేక్ అందుకున్నది. ఈ ఏడాది బాలీవుడ్‌లో బిగ్గెస్ట్ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీగా నిలిచిన 'సైయ్యారా'లో అహాన్ పాండేతో కలిసి అద్భుతమైన అరంగేట్రం చేసింది. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా.. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన వాటిలో ఒకటిగా నిలిచింది. ప్రస్తుతం అమర్ కౌశిక్ దర్శకత్వంలోరాబోతున్న హారర్ చిత్రం.. 'శక్తి శాలిని'లో నటిస్తున్నది అనీత్ పడ్డా.

# వ్యాపారితో లవ్ ట్రాక్!

మలైకా అరోరా.. ఈ పేరే సెన్సేషన్‌కు మారుపేరుగా నిలుస్తుంది! స్టన్నింగ్ లుక్స్, డ్రెస్సింగ్ స్టయిల్, రిలేషన్‌షిప్.. ఇలా ఆమె గురించిన ప్రతి వార్తా సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అయిపోతుంది. సినిమాలతో సంబంధం లేకుండా.. ఆమెపేరు నిత్యం వార్తల్లో నానుతూనే ఉంటుంది. ఆమె గురించి నెట్టింట ఏదో ఒక చర్చ సాగుతూనే ఉంటుంది. ఇప్పటికే అర్బాజ్ ఖాన్‌తో విడాకులు, అర్జున్ కపూర్‌తో డేటింగ్ సాగించిన ఈ 52 ఏళ్ల బోల్డ్ బ్యూటీ.. తాజాగా, మరో యువ వ్యాపారితో ప్రేమలో పడ్డట్టు ఇంటర్నెట్ కోడై కూస్తున్నది. ముంబైకి చెందిన 32 ఏండ్ల వజ్రాల వ్యాపారి హర్ష్ మెహతాతో డేటింగ్ మొదలుపెట్టినట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి. వారిద్దరూ కలిసి పలుమార్లు కెమెరా ఫ్లాష్‌లకు చిక్కడం.. పుకార్లకు ఆజ్యం పోస్తున్నది. పలు ప్రత్యేక కార్యక్రమాలతోపాటు ఇటీవల ముంబై విమానాశ్రయంలోనూ వీరిద్దరూ కలిసి కనిపించారు. దాంతో, తన పాటలు, డ్యాన్స్‌లతో ఒక తరాన్ని ఉర్రూతలూగించిన ఈ వెటరన్ స్టార్ హీరోయిన్.. రెండో వివాహం చేసుకోబోతున్నట్లు జోరుగా చర్చ సాగుతున్నది. మోడల్, డ్యాన్సర్, యాంకర్‌గానూ బాలీవుడ్‌కు చిరపరిచితురాలైన మలైకా.. బాలీవుడ్‌లో ఐటమ్ సాంగ్స్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది. సల్మాన్‌ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్‌ను పెళ్లి చేసుకొని.. 2017లో విడిపోయింది. ఆ తర్వాత తనకంటే వయసులో చిన్నవాడైన అర్జున్ కపూర్‌తో డేటింగ్‌లో పడిపోయింది. ఏడాది క్రితం ఇద్దరి మధ్యా గ్యాప్‌రాగా.. తాజాగా, మరో కుర్ర వ్యాపారితో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నది. ప్రస్తుతం ఆమె చేతిలో ప్రాజెక్టులేవీ లేకున్నా.. ఇలా నిత్యం వార్తల్లో మెదులుతూనే ఉన్నది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ స్వాగతం

జనరల్ న్యూస్

సోమవారం-01-12-25

# సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి,

**ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు,**


**పంచాయతీ ఎన్నికల్లో ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం,**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి,**




**తొవ్వ స్వాగతం , ప్రతినిధి, కురవి నవంబర్ 30,**

డిసెంబర్ 17వ తారీకు జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు, ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటున్నారని అలాగే కూడు గూడు గుడ్డ అందించేందుకు కమ్యూనిస్టులు ఎప్పుడు ప్రజలకు ముందుంటున్నారని ఇండ్లు ఇంటి స్థలాలు ఇప్పిచ్చేందుకు కమ్యూనిస్టులు నిరంతరం ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు ఉంటే ఎప్పుడు పేదల పక్షాన పోరాడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పేద ప్రజలకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇప్పిచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీతో పొత్తు తో చర్చలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. చర్చలు సఫలం అయితే పర్వాలేదు విఫలమైతే స్వతంత్రంగా పోటీ చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు. మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య. కొరివి టౌన్ కార్యదర్శి తురక రమేష్, సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, సాయి ,రవి తదితరులు పాల్గొన్నారు



# గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్.




**తొవ్వ స్వాగతం ,నల్లబెల్లి, నవంబర్ 30,**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గాదేగోని మల్లయ్య గౌడ్ తాటి చెట్టు పై నుండి పడగా గీత కార్మికునికి తలకు తీవ్ర గాయాలుఅయ్యాయి. నల్లబెల్లి గ్రామానికి చెందిన మల్లయ్య గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదావశత్తు కాలు జరికిందపడగాతీవ్రగాయాలవగా వెంటనే సమీపంలోని గీత కార్మికులు, కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఎం జి ఎం హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మల్లయ్య గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మల్లయ్య గౌడ్ గాయపడిన విషయం స్టేట్ బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు వివరాలు పంపించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే నిరుపేద గీత కార్మికుడైన మల్లయ్య గౌడ్ హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేలు, 5 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని రమేష్ గౌడ్, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, శ్రీ రాముల రమేష్, తోటకూరి సుమన్ గౌడ్, గాదెగోని రమేష్ గౌడ్, విజేందర్ గౌడ్, శ్రీ దర్ గౌడ్, మాజీ ఎంపిటీసి వీరాస్వామి, రుద్ర తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.

**గ్రామ పార్టీ నాయకుల నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక.పార్టీ అభ్యర్థులను గెలిపించండి.**

**డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటనను విజయవంతం చేయాలి.**

**చెన్నారావుపేట మండలం సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .**




**తొవ్వ స్వాగతం, చెన్నారావుపేట, నవంబర్ 30:**

చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొనిఎమ్మెల్యేమాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలి. ఎక్కువ మంది పోటీదారులు ఉన్నా,అందరినీ కూర్చోబెట్టి గ్రామాభివృద్ధి సామర్థ్యం,ప్రజల ఆశీస్సులు,రిజర్వేషన్‌లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్‌గా ఖరారు చేయలి. అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని,సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మరియు మెడికల్ కాలేజీ బిల్డింగ్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం కూడా శంకుస్థాపన చేయనున్నారని వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు మరియు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం గారు శంకుస్థాపన చేస్తారని అన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంకొరకుమండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగాఉండిపార్టీఅభ్యర్థులనుగెలిపించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ,డాక్టర్ పులిఅనిల్.కుమార్ ,నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, నర్సంపేట మాజీ ఎంపీపీ చింతలసంబారెడ్డి,పాల్గొన్నారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు

# గ్రామానికి చేయూతగా జర్నలిస్టులు

**బయ్యారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డుపై గుంతలు పూడ్చివేత.**



**తొవ్వ స్వాగతం ,బయ్యారం,,నవంబర్ 30.**

మండలంలో కేంద్రంలో అనేక నెలలుగా గాంధీ సెంటర్ నుండి ఆంధ్ర బ్యాంకు కు వెళ్లే ప్రధాన రహదారి వన్నం రామారావు ఇంటి సమీపంలో గుంతలు పడి బురదమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో గుంతలు పూడ్చడానికి గ్రామపంచాయతీ అధికారులు ట్రాక్టర్ తో మట్టి పోసి చదునుచేయకపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను గమనించిన రిజిస్ట్రేషన్ 348/2021 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి గుంతలను పూడ్చడం జరిగింది. రోడ్డు చదును చెయ్యడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని ఇంద్రారెడ్డి,కపిల్,సంపత్ యాదవ్,బిజ్జ కనకయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు

**. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగానిర్వహించాలి**

# అధికారులకు ఆదేశాలు జారీచేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, నవంబర్ 30 తొవ్వ న్యూస్‌నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు నారక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణను పరిశీలించారు. జిల్లాలో రెండవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నాలుగు మండలాల్లో నేటి నుండి ప్రారంభమై నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడిఓ తదితరులు ఉన్నారు.



https://epaper.thovvanews.in

TGTEL/25/A0577

తొవ్వ స్వాగతం

జిల్లా వార్తలు

సోమవారం 01-12-2025




# నూతన బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన రాణా ప్రతాప్ రెడ్డి.



**తొవ్వ స్వాగతం ,దుగ్గొండి, నవంబర్ 30,**

దుగ్గొండి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు చేసిన నూతన బీజేపీ పార్టీ కార్యాలయాన్నిప్రారంభించారు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో సర్పంచ్ అభ్యర్థులకు మరియు వార్డు సభ్యులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వైకుంఠధామాలు కావచ్చు, రైతు వేదికలు కావచ్చు, సీసీ రోడ్లు కావచ్చు, వీధి ఎల్ఈడి లైట్లు కావచ్చు, మరుగుదొడ్ల నిర్మాణం కావచ్చు, ప్రతి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఇస్తున్నారని, రైతులకు ఫసల్ బీమా యోజన కావచ్చు యూరియా సబ్సిడీ పేదలకు అందుతున్న ప్రతి ఒక్క పథకం నరేంద్ర మోడీ ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు, ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ ప్రజలను దోచుకుంటూ తింటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు బూటకు మాటలతో ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చి స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని లేకుంటే ప్రజలే బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేశారుఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు మరియు యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుంకిశాల సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి

## చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్



యాదాద్రి జిల్లా:వలిగొండ: తొవ్వ స్వాగతం ప్రతినిధి: నవంబర్ 30బీ వలిగొండ మండల పరిధిలోనిసుంకిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా , గ్రామానికి సేవ చేయడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని గతంలో సుంకిశాల గ్రామానికి సేవ చేశానని మరొకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని చెరుకు లక్ష్మి శివయ్య గౌడు అన్నారు. మీకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నెరవేరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని పార్టీలకు అతీతంగా ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తారని చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ అన్నారు.

# నారాయణపురం సర్పంచ్ గా బానోతు స్వామి ని గెలిపించండి.

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**తొవ్వ స్వాగతం ,బయ్యారం,నవంబర్ 30.**

నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోత్ స్వామి ని గెలిపించుకొని రావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కమ్మ ఫంక్షన్ హాలులో రామచంద్రాపురం గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీని వీడి సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో బానోతు స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపురం అభివృద్ధి జరగాలంటే మంచి నాయకత్వ లక్షణాలున్న నాయకుడు బానోతు స్వామిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తీర్మానించి పోటీలో నిలబెట్టడం జరిగిందని గ్రామస్తులు స్వామిని గెలిపించుకొని మీ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి జిల్లా రామన్నపేట, తొవ్వస్వాగతం ప్రతినిధి: నవంబర్ 30**



యాదగిరి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో డిసెంబర్ 14న జరిగే సర్పంచ్ ఎలక్షన్లకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. రామన్న పేటలో నామినేషన్ కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ కేంద్ర వద్ద ఎక్కువమంది గుమి కూడదని నామినేషన్ వేసే అభ్యర్థులు మరియు బలపరిచే అభ్యర్థులను మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. మొదటిరోజు సర్పంచ్ పోటీలో 23 మంది, వార్డ్ నెంబర్లుగా 11 మంది నామినేషన్లు వేశారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహుదూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2003-04 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక

## ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి పాదాభివందనం చేసిన పూర్వ విద్యార్థులు



**తొవ్వ స్వాగతం, కేసముద్రం,నవంబర్ 30,:**

కేసముద్రం మున్సిపాలిటీలోని విలేజి కేసముద్రం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక వేడుకను అదే పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కు విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరైనారు.ఈ సందర్భంగా కలుసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ... ప్రస్తుత పరిచయం చేసుకుంటూ చిన్ననాటి మరుపురాని జ్ఞాపకాలను మర్చిపోని అనుభూతులుగా చెప్పుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలిపారు.అదేవిధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఆనాటి విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని అభిలాషించారు. అనంతరం ఉపాధ్యాయులు నారాయణ రావు, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్,వెంకన్న, మమతా,సురేష్, పుష్పలీల,లక్ష్మణ్, నరేందర్ రెడ్డి,వసంత లను విద్యార్థులు గౌరవంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుభాష్, గాజగోని వీరన్న,మేకల సురేష్,దురేష్,నరేష్, అనిల్,రమేష్,సుదీర్, పరమేశ్వర్,నాగేష్,సరిత,మనీషా, యాకమ్మ,కవిత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి

## డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్

## రామకృష్ణ క్రాస్ రోడ్ వద్ద బాలాజీ చికెన్ సెంటర్ ప్రారంభించిన నేతలు

**తొవ్వ స్వాగతం,నెల్లికుదురు, నవంబర్ 30:**

స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ యువతను కోరారు. ఆదివారం మండల కేంద్రానికి సమీపంలోని రామకృష్ణ క్రాస్ రోడ్డు వద్ద రతిరాం తండా కు చెందిన గుగులోతు రంగి, జుమ్మిలాల్ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న బాలాజీ చికెన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగాగిరిజన యువత అన్ని రంగాల్లో శిక్షణ పొంది స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగాలన్నారు. యువతకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలను మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రాస్ రోడ్డు వద్ద చికెన్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి సరసమైన ధరలకు చికెను విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుగులోతు బొజ్యా, గుగులోతు శ్రీనివాస్ నాయక్, దేవేందర్ నాయక్, గూగులోతు సోమన్న, మస్నాపురి రమేష్, సిరాజ్, కిషన్ నాయక్, ఎల్ల స్వామి తోపాటు తదితరులున్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ దీపిక,తహశీల్దార్ నాగరాజు.

తోవ్వ స్వాగతం ,బయ్యారం,,నవంబర్ 30.:

మండలంలో కొత్తపేట,బయ్యారం గ్రామ పంచాయతీలలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఎన్నికలలో బాగంగా నామినేషన్ స్వీకరణ సందర్భంగా మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మండల ఎంపిడిఓ దీపిక,తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ తిరుపతితో కలిసి ఎంపీడీవో ఆఫీస్ లో నామినేషన్ ప్రక్రియను ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు సూచించారు.వారి వెంట ఆర్ఐ సందీప్,పంచాయతీ సెక్రటరీలు ఎండి. అలీ,శ్రీధర్ ఇతర సిబ్బంది ఉన్నారు.

https://epaper.thovvanews.in

TGTEL/25/A0977

తొవ్వ స్వాగతం

సోమవారం 01-12-2025

జిల్లా వార్తలు



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ దీపిక,తహశీల్దార్ నాగరాజు.



తోవ్వ స్వాగతం ,బయ్యారం,,నవంబర్ 30.:
మండలంలో కొత్తపేట,బయ్యారం గ్రామ పంచాయతీలలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఎన్నికలలో బాగంగా నామినేషన్ స్వీకరణ సందర్భంగా మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మండల ఎంపిడిఓ దీపిక,తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ తిరుపతితో కలిసి ఎంపీడీవో ఆఫీస్ లో నామినేషన్ ప్రక్రియను ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు సూచించారు.వారి వెంట ఆర్ఐ సందీప్,పంచాయతీ సెక్రటరీలు ఎండి. అలీ,శ్రీధర్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## -మొదటిరోజు మండలంలో నామినేషన్ల స్వీకరణ.

బయ్యారం పంచాయతీ నుండి సర్పంచ్ ఒకటి, 1,4,13 వార్డులకు ఒక్కొక్క నామినేషన్,గౌరారం పంచాయతీ నుండి నాలుగవ వార్డుకు ఒక నామినేషన్,ఇర్సులాపురం పంచాయతీ పరిధిలో 6,10 వార్డులకు ఒక్కొక్క నామినేషన్, జగత్రావుపేట పంచాయతీ పరిధిలో వార్డులు 1,4 లకు ఒక్కొక్క నామినేషన్, సర్పంచ్ కి రెండు నామినేషన్లు, కొత్తపేట పంచాయతీలో1వ, వార్డుకు ఒక నామినేషన్, రామచంద్రపురం లో 4 వార్డుకు ఒక నామినేషన్, మిరియాల పెంట పంచాయతీ పరిధిలో 8 వార్డులకు ఒక్కొక్క నామినేషన్, సర్పంచ్ కు ఒక నామినేషన్, బాలాజీ పేట సర్పంచ్ కి ఒక నామినేషన్ వెంకట్రాంపురం పంచాయతీ, సర్పంచ్ కి ఒకటి, ఐదో వార్డ్ కి, ఒక నామినేషన్ సింగారం పంచాయతీకి సర్పంచ్ కి నాలుగు వార్డు మెంబర్లు 1,2,3,4,5,6,8 కి ఏడు నామినేషన్లు, 29 జీపిలలో పది సర్పంచులకు,252 వార్డులకు 26 నామినేషన్లు సంబంధిత ఆర్ఓ లు నామినేషన్ స్వీకరించినట్లు ఎంపీడీవో దీపిక తెలిపారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి

### బిజేపి మండల శాఖ అధ్యక్షులు ఉప్పునూతల రమేష్

తొవ్వ స్వాగతం,
కేసముద్రం,నవంబర్ 30:



కేసముద్రం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి మాట్లాడుతూ... గతంలో ఏప్పుడు లేని విధంగా మండల వ్యాప్తంగా 16 సర్పంచ్ అభ్యర్థులు,65 మంది వార్డు అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీను విస్మరించిందని మహిళలు రైతులు కాంగ్రెస్ పట్ల విముఖతతో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో వారిలో వారికే సమన్వయం లేకపోవడం తో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో అధిక సంఖ్యలో వార్డు,సర్పంచ్ అభ్యర్థులు గెలవబోతున్నారని తెలిపారు.అదేవిదంగా మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఎక్కువ మొత్తంలో ప్రజలు మోడీ పాలనకు ఆకర్షితులై రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఆ దిశలో పంచాయితీ ఎన్నికల్లో ఎక్కువ మంది ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతు పలుకుతారని గ్రామ పంచాయతీల అభివృద్ధి నిధులు మొత్తం కేంద్రమే సమకూర్చుతుందని తెలియజేశారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి బోగోస్ నాగేశ్వర చారి మాట్లాడుతూ... ఎప్పుడు లేని విధంగా వార్డు,సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేయుటకు ఎక్కువమంది సుముఖత చూపారని ఇది చాలా సంతోషకరమైన పరిణామం రాబోయే శాసనసభ ఎన్నికలకు ఇది ఒక శుభ పరిణామం అని శాసనసభ ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రతి గ్రామంలో తిరిగి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు పెంచి పార్టీలో చేరికలను పెంచడం వల్ల ఈరోజు పార్టీకి ఆదరణ పెరిగిందని,ఎక్కడైతే భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధిస్తా రో అక్కడ గ్రామ పంచాయతీకి తెలంగాణ పార్లమెంటు సభ్యుల ద్వారా అధిక నిధులు కేటాయించి పంచాయతీ అభివృద్ధి చేసే విధంగా తోడ్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు నాగన్న,బోయిన చంద్రకళ,మండల యువ మోర్చా అధ్యక్షుడు సింగంశెట్టి మధుకర్,బానోత్ సంపత్,బుద్ధుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.

## -కలసికట్టుగా పనిచేయండి.

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య,

తోవ్వ స్వాగతం బయ్యారం, ,నవంబర్ 30:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో బయ్యారం మండల సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అధ్యక్షతన కమ్మ ఫంక్షన్ హాలులో ఆదివారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్




నాయకులు పాత కొత్త తేడా లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కలిసికట్టుగా పని చేసి అన్ని సర్పంచ్ స్థానాలను గెలిపించుకొని క్లీన్ స్వీప్ చేయాలని,పంచాయతీ ప్రతినిధులుగా ఎన్నికై మీ ప్రాంతం అభివృద్ధి కోసం పనులు చేయించుకోవాలని సూచించారు.పంచాయతీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉంటేనే మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిలో బయ్యారం మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత,కృష్ణ దంపతులు, మండలంలోని నారాయణపురం పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం గ్రామం నుండి 50 కుటుంబాలు బానోతు స్వామి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం నాయకులు వినయ్ ఉషారాణి దంపతులు,గురిమెల్ల గ్రామం నుండి మాజీ సర్పంచ్ వజ్జా సమ్మయ్య తదితరులు పార్టీ కండువా కప్పుకున్నా వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, తిరుమల చంద్ర రెడ్డి,వెంకటపతి,వీరారెడ్డి శ్రీనివాసరెడ్డి,ఆగి రెడ్డి,నాగరాజు, పగడాల శ్రీనివాస్,చెరుకుపల్లి నర్సయ్య,వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పల్లా కోటి వర్ధంతి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్

తోవ్వ స్వాగతం, గార్ల నవంబర్ 30:




సిపిఐ సీనియర్ నాయకులు మాజి పట్టణ కార్యదర్శి కామ్రేడ్ పల్లా కోటి ప్రదమ వర్ధంతి సందర్భంగా సిపిఐ గార్ల మండల సమితి ఆద్వర్యంలో స్తానిక సిపిఐ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ మాట్లాడుతు పల్లా కోటి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ ప్రాంత ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది అన్నారు.సిపిఐ పార్టీ ఆద్వర్యంలో ప్రజా ఉద్యమాలు అనేక ఉద్యమాలు చేశారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నకల్లో సిపిఐ పార్టీ అభ్యర్దులను గెలిపించుకున్నప్పుడే ఆనయకు మనం ఇచ్చే గన నీవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, లావుడ్య భీముడు, మాగం లోకేష్,ఇరుగు వెంకటేష్,సురభి వెంకటేష్,దొడ్ల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తాం!

### కలాను శెట్టిపల్లిలో నాలుగు గ్రామాల ప్రజల ధర్నా

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 30:




మెదక్-వెల్దుర్తి రోడ్డును బాగు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని మండలంలోని రామయపల్లి, బండ పోసానిపల్లి, ఎదు లపల్లి, కలాను శెట్టిపల్లి గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెల్దుర్తి మండలంలోని కలాను శెట్టిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు అడ్డంగా బైఠాయించి గ్రామస్తులు ఇవాళ ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి సమీపంలో గల తమ గ్రామాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో అభివృద్ధి కుంటు పడుతుందని మండిపడ్డారు.

Published and printed by; MUKESH VEERANTI.TGTEL/ 25/A0977.Cell no ;9398236146.7075529993. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIRZADHIGUDA,MEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

TGTEL/25/A0977

తొవ్వ స్వాగతం


జిల్లా వార్తలు

సోమవారం,01-12-25

## శివకుమార్ పదవి విరమణ కు సన్మానించిన పూర్వ విద్యార్థులు

**తోవ్వ స్వాగతం, గార్ల నవంబర్ 30:**బీ

గార్ల మండల కేంద్రంలో ఆదివారం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుపిఎస్ పినీరెడ్డిగూడెం పూర్వ విద్యార్థులు ఏడవ తరగతి బ్యాచ్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్ సార్ కు ఘన సన్మానం చేసి గిఫ్ట్ అందజేశారు.ఈ క్రమంలో వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.మా చిన్న నాటి ఉపాధ్యాయులు మలోత్ శివకుమార్ సార్ ఎంతోమంది విద్యార్థులను తన విలువ విద్యలతో తీర్చిదిద్ది తల్లి తండ్రి తర్వాత గురువు దైవం అంటాము,ఒక పాఠశాలలో చదువు చెప్పే విద్యార్థులకు తనకున్న శక్తి సామర్థ్యాలతో తన మేధాశక్తితో విద్యార్థికి నిరంతర ప్రక్రియగా కొనసాగుతూ అనేక విలువిద్యలు నేర్పుతూ బంగారు భవిష్యత్తుపై బాటలు వేస్తూ మరెన్నో కొత్త అంశాలతో విద్యార్థికి నిరంతర కృషి చేస్తూ విద్యార్థి ఒక గైడుల పనిచేస్తూ ఒక ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలనే తత్వం భావన అది ఒక ఉపాధ్యాయులకే సాధ్యమని ఎంతో మందిని బంగారు భవిష్యత్తుపై ఉన్నత స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్ది వారు ఉపాధ్యాయులని తెలియజేశారు.



## పార్వతమ్మ గూడెం సర్పంచ్ గా

## ఎదల్ల పూలమ్మ ఏకగ్రీవం!

### ఫలించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి వ్యూహం!!

!

**తొవ్వస్వాగతం , నెల్లికుదురు, నవంబర్ 30**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా మండలంలోని పార్వతమ్మ గూడెంలో సర్పంచ్ స్థానం జనరల్ రిజర్వేషన్ కావడంతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి తన మాతృమూర్తి పూలమ్మను బరిలో నిలిపారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు మారిపోయాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యదల్లా యాదవ రెడ్డి ప్రధాన ప్రతిపక్షమైన బారాస మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డిలతో గ్రామంలోని ముఖ్య నేతలుసంప్రదింపులు జరిపి గ్రామాన్ని ఏకగ్రీవం చేసుకోవడం కోసం అధికార కాంగ్రెస్ కు సర్పంచ్, మూడు వార్డు సభ్యులు, ప్రతిపక్ష బారసాకు ఉప సర్పంచ్ ఐదు వార్డులను కేటాయింపులు చేశారు. దీంతో వారి సూచనల మేరకు అభ్యర్థులు నామినేషన్ లు వేశారు. నామినేషన్ల చివరి రోజు కూడా వీరికి వ్యతిరేకంగా ఒక్క నామినేషన్ కూడా రాకపోవడంతో ఏకగ్రీవం అయింది అనడంలో సందేహం లేదు. ఏకగ్రీవం అయినప్పటికీ అధికారికంగా డిసెంబర్ 3న ప్రకటించనున్నారు. కాగా గతంలో స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైన ఆమెఏకగ్రీవం గా ఎన్నిక అవను ఉండడంతో గ్రామంలో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## మహాధర్నా కు తరలిరండి

### డిసెంబర్ 03 మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన

### ఐజేయూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్

**తోవ్వ స్వాగతం, ,నవంబర్ 01:**

డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్ లో టియుడబ్ల్యూజే ఆద్వర్యంలో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికై నిర్వహించనున్న మహాధర్నా కరపత్రాలను మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం టి య ుం డ బ్ల్యూ జే ( ఐ జే య ుం ) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..మరిపెడ మండల నాయకులు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త అక్రిడేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని, ఆరోగ్యబీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభం లో ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ఆదుకోవాలని కోరారు. డిసెంబర్-3వతేదీన హైదరాబాద్ మహాధర్నా కు జర్నలిస్ట్ సోదరులందరూ తరలిరావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ.. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గందసిరి రవి, మండల నాయకులు, జర్నలిస్ట్ లు శ్రీ కుమార్, అశోక్, నాగేంద్రం, ప్రవీణ్, యాకూబ్ పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## కృత్రిమకాళ్ళుతో యాభైమందిని నడిపించిన రోటరీక్లబ్

### మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమకాళ్ల మెగాక్యాంపు

**తొవ్వ స్వాగతం , నవంబర్ 01:.**

కృత్రిమకాళ్ళుతో యాభైమందిని నడిపించిన రోటరీక్లబ్ మహబూబాబాద్ ను ప్రజలు అభినందిస్తున్నారు , ఆదివారం జిల్లా కేంద్రంలోని వికాస్ కాలేజ్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమకాళ్ళ మెగాక్యాంపును నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం రోటరీక్లబ్ సెక్రెటరీ దొడ్డపనేని సాంబశివరావు, మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, సీనియర్ రొటేరియన్లు, వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కాళ్ళు, పాదాలు కోల్పోయిన వారికి ఈమెగాక్యాంపు ద్వారా కృత్రిమ కాళ్ళు అమరుస్తున్నామని అన్నాడు. అమెరికాలోని ఏకం స్వచ్ఛందసంస్థ ఆర్థిక సహాయం, ఖమ్మం రోటరీక్లబ్ ట్రస్ట్ సహకారంతో మహబూబాబాద్ రోటరీక్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈరోజు వచ్చిన యాభైమందికి కాళ్లకు సంబంధించి కొలతలు తీసుకున్నామని వచ్చే పక్షం రోజుల్లో కాళ్ళు అమరుస్తామని అన్నాడు. ప్రజాహిత కార్యక్రమాలు చెయ్యడంలో మహబూబాబాద్ క్లబ్ సేవలు మరువలేమన్నారు. ఈక్యాంపు ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహబూబాబాద్ రోటరీక్లబ్ ను అభినందించారు.ఇంకా ఈకార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, కొడారి నాగేందర్, సాధు మహిపాల్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్, ముల్లంగి మోహన్ రెడ్డి, బొనగిరి గిరిధర్ గుప్తా, వల్లాల రమేష్, తోడేటి వెంకన్న, లక్ష్మీ నర్సింహారావు, జంగాల మంగపతి రావు, జంగాల నర్సింహారావు,, వనమాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## 37మంది మావోయిస్టుల లొంగుబాటు

### 27 మందిపై రూ. 65 లక్షల రివార్డు సరెండర్ అయినవారిలో 12 మంది మహిళలు

**తొవ్వ స్వాగతం, ప్రతినిధి , నవంబర్ 01:**

ఛత్తీస్గఢ్ లోని దంతెవాడ జిల్లాలో 37 మంది మావోయిస్టులు ఇవాళ సరెండర్ అయ్యారు. అందులో 12 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 37 మందిపై రూ.65లక్షల రివార్డు ఉంది. పూనా మార్గెమ్ చొరవ కింద సీనియర్ పోలీసులు, సీఆర్పీఎఫ్ అధికారుల సమక్షంలో వారు హింసా మార్గాన్ని విడిచిపెట్టినట్టు జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ తెలిపారు. లొంగిపోయిన మావోయి స్టుల్లో కుమాలి అలియాస్ అనితా మాండవి, గీతా అలియాస్ లక్ష్మీ మడ్కం, రంజన్ అలియాస్ సోమా మాండవి, భీమా అలియాస్జహాజ్ కల్మూ వంటి కీలక నేతలుండగా వారు ఇటీవలి కాలంలో అనేక ప్రధాన ఘటనల్లో పాల్గొన్నట్టు వెల్లడించారు. సరెండరైన వారం దరికీ రూ. 50వేల ఆర్థిక సాయం అందజే శారు. బస్తర్ రేంజ్ పోలీసుల చొరవ ఈ ప్రాంతానికి శాశ్వత శాంతి, గౌరవం, అభివృ ద్ధికి దోహదపడుతుందని ఎస్పీ , గత 23 నెలల్లో ఛత్తీస్గఢ్లో అగ్ర నాయకులతో సహా 2,200 మందికి పైగా నక్సల్స్ లొంగిపోయారు.



